మానవుడిలో వివిధ రకాల వ్యాధులు

1. చర్మం మీద గుండ్రంగా గానీ, అండాకారంగా గానీ ఉండే ఊదారంగు ఉబ్బెత్తులు ఏర్పడే వ్యాధి?

జ. తట్టు

2. అతిసామాన్య చర్మవ్యాధి ముదురు బూడిద రంగులోకి మారి చర్మం పొలుసులుగా ఊడిపోవడమే?

జ. ఎక్జిమా

3. ఆహారంలో నియాసిన్ విటమిన్‌లోపం వల్ల కలిగే వ్యాధి?

జ. పెల్లాగ్రా

4. గజ్జి వ్యాధి కలుగజేసే కీటకం?

జ. ఎకారస్

5. చర్మంలో ఉండే తైలగ్రంధి నాళాల్లో బ్యాక్టీరియాలు చేరి చర్మం మీద ఏర్పడే పొక్కులు?

జ. మొటిమలు లేక ఏక్‌ని

6. తామరను కలుగజేసే సూక్ష్మజీవి?

జ. ఫంగస్

7. చర్మం దళసరై క్రమరహిత మచ్చలుగా ఏర్పడే వ్యాధి?

జ. సోరియాసిస్

8. చర్మంపై వివిధ వ్యాధులను కలుగజేసే క్రిములను తొలగించడానికి ఉపయోగించాల్సిన సబ్బులు?

జ. గ్లిసరిన్ సబ్బులు

9. చర్మం, చర్మ వ్యాధుల శాస్త్రాన్ని అధ్యయనం చేయడం?

జ. డెర్మటాలజీ

10. గజ్జి కలుగజేసే కీటకం ఇకారస్ శాస్త్రీయనామం?

జ. సార్కోప్టిస్ స్కేబిస్

11. స్కేబిస్ వ్యాధి నివారణకు ఉపయోగించే లేపణాలు?

జ. సల్ఫర్ ఉన్న లేపణాలు

12. దురద పుట్టించే మోట్ లార్వాకు ఉండే కాళ్లు?

జ. 6

13. కలరా వ్యాధిని కలుగజేసే బ్యాక్టీరియా?

జ. విబ్రియో కలరా

14. ఆహారం, నీరు ద్వారా ఏ వ్యాధి కలుగుతుంది?

జ. కలరా

15. సజలీకరణ ద్రావణం అంటే?

జ. ఓ గ్లాస్ కాచి చల్లార్చిన నీటిలో 3 చెంచాల చక్కెర + చిటికెడు ఉప్పు

16. కలరా వ్యాధి నివారణకు ఉపయోగించేది?

జ. టీకా

17. టైఫాయిడ్‌ను కలుగజేసే బాక్టీరియా?

జ. సాల్మొనెల్లా టైఫే

18. D.P.T వ్యాక్సిన్ ఎన్ని వ్యాధులను ఎదుర్కొంటుంది?

జ. కంఠవాపు, పిమిస్టిస్, ధనుర్వాతం

19. కోరింత దగ్గును కలగజేసే బ్యాక్టీరియా?

జ. బోర్టిటెల్లా పెరుస్టిస్

20. క్లాస్ట్రీరియం టెటనై అనే బ్యాక్టీరియా కలుగజేసే వ్యాధి?

జ. ధనుర్వాతం(డెటనస్)

21. గాయాల ద్వారా వచ్చే వ్యాధి?

జ. ధనుర్వాతం

22. క్షయ(టి.బి – ట్యుబర్ క్యులోసిస్) అనే వ్యాధి కలుగజేసే బ్యాక్టీరియా?

జ. మైకోబ్యాక్టీరియం ట్యుబర్‌క్యూలోసిస్

22. క్షయ వ్యాధి మానవ శరీరంలో ఏ భాగంపై ప్రభావం చూపుతుంది?

జ. శ్వాసకోశం(ఊపిరితిత్తులు)

23. చిన్న పిల్లలకు ఏ వ్యాధి కారణంగా BCG టీకాలు వేస్తారు?

జ. క్షయ

24. కుష్టువ్యాధిని కలుగజేసే బ్యాక్టీరియా?

జ. మైకో బ్యాక్టీరియా లెప్రే

25. కుష్టువ్యాధికి శరీరంలో గురయ్యే భాగం?

జ. నరాలు, చర్మం, శ్వాసకోశ భాగాలు

26. డిప్తీరియా వ్యాధి శరీరంలో ఏ భాగాన్ని ప్రభావితం చేస్తుంది?

జ. గొంతు

27. టైఫాయిడ్ వ్యాధి శరీరంలో ఏ భాగాన్ని ప్రభావితం చేస్తుంది?

జ. పేగులు/ఉదరం

28. నాలుకపై పూత, విడువని జ్వరం, ఉదర భాగం పచ్చగా ఉండటం ఏ వ్యాధి లక్షణాలు?

జ. టైఫాయిడ్

వైరల్ వ్యాధులు

29. పారా మిక్సోవైరస్ వల్ల కలిగే వ్యాధి?

జ. తట్టు/పొంగు/రుబెల్లా

30. గవద బిళ్లలు అనే వ్యాధి మిక్సా వైరస్ పెరోటరిస్ వల్ల వస్తుంది. ఇది ఏ గ్రంధులపై ప్రభావం చూపుతుంది?

జ. పెరోటిడ్ గ్రంధులు

31. శిశుపక్షవాతంగా ఏ వ్యాధిని పేర్కొంటారు?

జ. పోలియో

32. పోలియో వ్యాధి వైరస్ వల్ల కలుగుతుంది. ఇది ఏ భాగంపై ప్రభావం చూపుతుంది?

జ. నాడీ మండలం

33. హెపటైటిస్ వైరస్ కామెర్ల వ్యాధిని కలుగజేస్తుంది. ఇది శరీరంలో ఏ భాగంపై ప్రభావం చూపుతుంది?

జ. కాలేయం

34. మెదడువాపు వ్యాధిని(ఎన్‌సెఫలెటిస్) కలుగజేసే వ్యాధి కారకం?

జ. ఆర్బోవైరస్

35. వ్యాధి జనక జీవి మన శరీరంలో ప్రవేశించడాన్ని ఏమంటారు?

జ. వ్యాధి సంక్రమణం

35. ఎల్లో జ్వరం కలిగించే వాటికి వాహకాలు ?

జ. దోమలు

36. హెపటైటిస్ బి వైరస్ జ్వరాలకు వాహకాలుగా ఎవరిని పేర్కొంటారు?

జ. మానవులు

37. రోగ కారక క్రిములతో కలుషితమైన మేతని పశువులు తినడం వల్ల బ్రిటన్‌లో ప్రబలిన వ్యాధి?

జ. మేడ్‌కౌ వ్యాధి

38. అతినిద్రా జాడ్యంలో వ్యాధి కారక జీవులు పొదిగే కాలం?

జ. 20 నుంచి 30 ఏళ్లు

39. రక్తం, కణజాలాల్లో పసుపురంగులో ఉండే బిల్‌రుబిన్ అనే వర్ణకద్రవం చేరడం వల్ల కలిగే వ్యాధి?

జ. కామెర్లు

40. పిత్తాశయంలో రాళ్లు ఏర్పడినప్పుడు వచ్చే వ్యాధి?

జ. కామెర్లు

41. రుబెల్లా అనే వ్యాధిని మొదటిసారిగా వర్ణించిన అరేబియా వైద్యుడు?

జ. అబూబకర్

42. వుకరేరియా బాన్‌క్రాప్టి, వుకరేరియా మలై అనే క్రిముల ద్వారా వ్యాపించే వ్యాధి?

జ. బోద వ్యాధి

43. మలేరియా పరాన్నజీవిని కనిపెట్టింది?

జ. చార్లెస్ లావిరన్

44. దోమలు మలేరియాను వ్యాప్తి చేస్తాయని భావించినవారు?

జ. 1894వ సంవత్సరంలో పాట్రిక్‌మాన్‌సన్

45. మలేరియా వ్యాధికి ఔషదంగా వేటిని ఉపయోగించవచ్చు?

జ. క్వినైన్

న్యూనత వ్యాధులు

46. క్వాషియోర్కర్ అనే ఆఫ్రికా పదానికి అర్థం?

జ. నిర్లక్ష్యం చేసిన శిశివు

47. క్వాషియోర్కర్ వ్యాధి ఆహారంలో వేటి లోపం వల్ల వస్తుంది?

జ. ప్రొటీన్

48. ఆహారంలో ప్రొటీన్‌లు, కార్బోహైడ్రేట్‌లు తక్కువగా ఉంటే ఏ వ్యాధి కలుగుతుంది?

జ. మెరాస్‌మెస్

49. ఇటీవల జరిపిన పరిశోధనల్లో స్థూలకాయాన్ని గురించి తేలిన విషయం?

జ. ఇది వారసత్వంగా కలుగుతుంది

50. బెరిబెరి వ్యాధిని నిరోధించే పదార్థం?

జ. బియ్యం పొట్టు (తవుడు)

51. పాలలో పెరుగుదలకు కావాల్సిన పదార్థాన్ని అదనపు కారకం అని పిలిచిన వారు?

జ. హెచ్.జి హాప్‌కిన్స్

52. వైటమిన్ అని పేరు పెటింది?

జ. ఫంక్

53. విటమిన్ సూక్ష్మపోషకాలు కాబట్టి ఇవి?

జ. ఆవశ్యక పోషకాలు

54. శరీరంలో విటమిన్ల పని ?

జ. కొన్ని ఎంజైమ్‌లను చైతన్యవంతం చేస్తాయి

55. నీటిలో కరిగే విటమిన్లు?

జ. బి, సి లు

56. కొవ్వులో కరిగే విటమిన్లు?

జ. ఎ, డి, ఇ, కె

57. 'ఇ' విటమిన్ లోపం వల్ల కలిగే వ్యాధి?

జ. బెరిబెరి

58. ఏ వ్యాధిలో పిక్కల్లోని కండరాలు పచ్చిగా అనిపిస్తాయి?

జ. బెరిబెరి

59. కణంలో జరిగే ఆక్సీకరణ, క్షయకరణ, కణశ్వాసక్రియలో అవసరమయ్యే విటమిన్?

జ. రైబోఫ్లేవిన్ (B_2)

60. కార్బోహైడ్రేట్‌లు, ప్రొటీన్‌లు, కొవ్వుల జీర్ణక్రియకు అవసరమయ్యే విటమిన్?

జ. నియాసిన్/నికోటిన్ ఆమ్లం

61. ఏ వ్యాధితో బాధపడే రోగుల్లో చర్మవ్యాధులు, అతిసారం, మానసిక వైకల్య లక్షణాలు కనిపిస్తాయి?

జ. పెల్లాగ్రా

62. ఎమైనో ఆమ్లాల జీర్ణక్రియలో ప్రముఖపాత్ర వహించేవి?

జ. B_6(పైరిడాక్సిన్)

63. పిల్లల్లో ఏ విటమిన్ లోపం వల్ల ఫిట్స్ వస్తాయి?

జ. పైరిడాక్సిన్

64. D.N.A, R.N.A సంశ్లేషణానికి, ఎర్రరక్త కణాలు ఏర్పడటానికి అవసరమయ్యే విటమిన్?

జ. ఫోలిక్ ఆమ్లం

65. ఆహార పదార్థాలను అతిగా ఉడికించడం వల్ల నశించే విటమిన్?

జ. ఫోలిక్ ఆమ్లం

66. పేగులో ఉండే బ్యాక్టీరియా వల్ల శరీరానికి లభించే విటమిన్?

జ. B_{12}(సయానోకోబాలమిన్)

67. హానికర రక్తహీనత ఏ విటమిన్ లోపం వల్ల వస్తుంది?

జ. B_{12}

68. దేని లోపం వల్ల మానవుల కాళ్లలో మంటలు ఏర్పడతాయి?

జ. పాంటోథినిక్ ఆమ్లం

69. విటమిన్ 'సి' రసాయనిక నామం?

జ. ఎస్కార్బిక్ ఆమ్లం

70. దంతాల్లోని డెంటైన్ ఏర్పడేందుకు అవసరమయ్యే విటమిన్?

జ. విటమిన్ 'సి'

71. గాయాలు మానడానికి, విరిగిన ఎముకలు అతుక్కోడానికి అవసరమైన విటమిన్?

జ. ఎస్కార్బిక్ ఆమ్లం

72. విటమిన్ 'సి' లోపం వల్ల కలిగే వ్యాధి?

జ. స్కర్వీ

73. కంటి చూపు, అస్థి పంజర వ్యవస్థ పెరగడానికి అవసరమయ్యే విటమిన్?

జ. విటమిన్-ఎ

74. విటమిన్ 'డి' రసాయనిక నామం?

జ. కాల్సిఫెరాల్

75. విటమిన్ 'డి' లోపం వల్ల కలిగే వ్యాధి?

జ. రికెట్స్

76. సూర్యరశ్మి చర్య వల్ల ఆహారంలో ఉండే కొలెస్టిరాల్ ఏ విటమిన్‌గా మారుతుంది?

జ. విటమిన్-డి

77. టోకోఫెరాల్ (ఏంటిస్టెరిలిటి విటమిన్) అని ఏ విటమిన్‌ను అంటారు?

జ. విటమిన్-ఇ

78. ఏ విటమిన్ లోపం వల్ల పురుషుల్లో వంధ్యత్వం, స్త్రీలల్లో గర్భస్రావం కలుగుతాయి?

జ. విటమిన్-ఇ

79. రక్తం గడ్డకట్టడానికి అవసరమైన విటమిన్?

జ. విటమిన్-కె

80. ఎర్రరక్తకణాల జీవితకాల పరిమితి ఏ విటమిన్ లోపం వల్ల కలుగుతుంది?

జ. విటమిన్-ఇ

81. కండరాల నొప్పులు, నాడీ మండలంలో తేడాలు, అలసట ఏ విటమిన్ లోపం వల్ల కలుగుతాయి?

జ. బయోటిన్

82. విటమిన్-కె రసాయన నామం?

జ. ఫిల్లోక్వినోన్

83. విటమిన్ B_{12}ను శరీరంలో నిల్వ చేసే భాగం?

జ. కాలేయం

84. కాలేయం, గుమ్మడి, మామిడి, టమోటాల్లో లభించే విటమిన్?

జ. విటమిన్-ఎ

85. మొలకెత్తు గింజల్లో, పొద్దు తిరుగుడు పువ్వు గింజల నూనెలో లభించే విటమిన్?

జ. టోకొఫెరాల్ (విటమిన్-ఇ)

వ్యాధుల నివారణ - నియంత్రణ చర్యలు

86. పలుమార్లు వచ్చే ఒకే వ్యాధిని ఎదుర్కొని దానికి ప్రతిరోధకత చూపే శక్తిని ఏమంటారు?

జ. అసంక్రామ్యత

87. పుట్టకతో వచ్చే వ్యాధినిరోధక శక్తి?

జ. సహక అసంక్రామ్యత

88. కొన్ని వ్యాధులు మనకు వచ్చిన తర్వాత రోగనిరోధక శక్తి పెరిగి మరలా రానటువంటివి?

జ. సక్రియ అర్జిత అసంక్రామ్యత

89. జంతువుల రక్తం నుంచి తీసిన సీరంను టీకాలుగా ఉపయోగించే పద్ధతి?

జ. సాత్విక అసంక్రామత్యత

90. సీరం, వ్యాక్సినేషన్ ఇచ్చే రక్షణలో తేడా ?

జ. వేక్సినేషన్ వ్యాధి రాక ముందు ఇస్తారు. సీరం వ్యాధి సోకిన తర్వాత ఇస్తారు

91. వ్యాధి జనక సూక్ష్మజీవులు శరీరంలో ప్రవేశిస్తే శరీరంలో ఏవి ఉత్పత్తి అవుతాయి?

జ. ప్రతిరక్షకాలు

92. ఆఫ్రికా, ఐరోపా వారికంటే భారతీయులకు ఏ వ్యాధికి రక్షణ శక్తి ఎక్కువగా ఉంది?

జ. క్షయ

93. వేక్సినేషన్‌ను కనిపెట్టిన సంవత్సరం?

జ. 1776

94. D.D.T దేనికి ఉదాహరణ?

జ. కీటక నాశనం

95. ట్రిపుల్ ఏంటిజన్ అని ఏ వ్యాక్సిన్‌కు పేరు?

జ. D.P.T